www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 30, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 245 | పేజీలు: 08 | వెల: 5/-


## కోడ్ పడింది.. ముసుగు పడే..





మోత్కూరు, జనవరి 29 (వార్త వేదిక సూర్య): మున్సిపల్ ఎన్నికలు పిబ్రవరి 11న నిర్వహించనున్న క్రమంలో ఈ నెల 29 సాయత్రం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అన్ని మున్సిపాలిటీలలో అమలు లోకి వచ్చింది...ఈ నేపథ్యంలో మోత్కూరులో అన్ని రాజకీయ పార్టీల దిమ్మెలకు, గద్దెలకు, వివిధ నాయకుల స్థూపాలకు, మహనీయుల విగ్రహాలకు మున్సిపల్ అధికారులు ముసుగు వేశారు.

# కేసీఆర్.. విచారణకు రండి!

- నేడు విచారణకు రావాలని సిట్ నోటీసు
- విచారణ ఎక్కడయినా ఓకే
- కేసీఆర్ నివాసంలోనే విచారణ
- 'సిట్'కే రావలసిన పనిలేదు
- ఫోన్‌ట్యాపింగ్ కేసులో కొత్త మలుపు
- బీఆర్ఎస్‌లో ఉత్కంఠ



హైదరాబాద్,(వార్తవేదికసూర్య): తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు తిరిగింది. బీఆర్ఎస్ అగ్రనేతలయిన హరీష్, కేటీఆర్, సంతోష్ తర్వాత పార్టీ అధినేత కేసీఆర్ వంతు వచ్చింది. ఆయనను విచారణకు హాజరుకావలసిందిగా సిట్ అధికారులు, నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలో నోటీసు అందించారు.

సెక్షన్ సీఆర్‌పీసీ 160 కింద కేసీఆర్‌కు నోటీసు ఇచ్చారు. నిబంధనల ప్రకారం కేసీఆర్‌ను ఆయన నివాసంలోనే విచారిస్తామని, శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వస్తామని సిట్ అధికారులు సమాచారం ఇచ్చారు. ఆ సమయంలో కేసీఆర్ నివాసంలో లేరు.

కాగా కేసీఆర్‌ను ఆయన నివాసంలోనే విచారించనున్న నేపథ్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించారు. మీడియాతోపాటు, పార్టీ కార్యకర్తల తాకిడి వచ్చే అవకాశం ఉన్నందున.. వారిని నియంత్రించే ప్రక్రియపై పోలీసులు ముందస్తు చర్యలు ప్రారంభించారు.

### వ్యూహాత్మకంగానే..

టెలిఫోన్ ట్యాపింగ్ కేసును ఏడాది నుంచి సాగదీస్తున్న రేవంత్ సర్కారు.. ఈ కేసులో బీఆర్ఎస్ నేతలను వ్యూహాత్మకంగానే విచారణకు పిలిపిస్తున్నట్లు కనిపిస్తోంది. పార్టీ అగ్ర నాయకులయిన కేటీఆర్, హరీష్‌రావు, సంతోష్‌రావును విచారించిన సిట్.. చివరిగా ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను పిలవడం కూడా వ్యూహాత్మకమేనంటున్నారు. పార్టీ అధినేతనే విచారించడం వల్ల కార్యకర్తలు- నేతల ఆత్మస్థైర్యం దెబ్బతింటుందన్నది రేవంత్ సర్కారు భావనగా కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక మాజీ సీఎంను, సిట్ విచారణకు పిలవడం ఇదే ప్రథమం. అయితే ఆయనను సాక్షిగా పిలిస్తున్నారా? నిందితుడిగా పిలుస్తున్నారా అన్న దానిపై స్పష్టత లేదు.

### ఈరోజు విచారణకు రాలేను!

- ముస్సిపల్ ఎన్నికల్లో బిజీగా ఉన్నా
- ఆ తర్వాత విచారించండి
- నా ఫాంహౌస్‌కి రండి
- సిట్‌కు కేసీఆర్ లేఖ

2 లో

# మేడారం జాతర గిరిజనుల మహా కుంభమేళా

- దేశంలోనే అతి పెద్ద గిరజనుల పండగ
- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం
- కిషన్‌రెడ్డితో కలసి గద్దెల వద్ద మంత్రుల ప్రత్యేక పూజలు



మేడారం,జనవరి 29(వార్త వేదిక సూర్య): మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లు పీఎం జన్-మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం



జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మిగతా 2లో..

## మేడారం జాతరను జాతీయపండుగగా గుర్తించాలి

- కేంద్రానికి విజ్ఞప్తి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మేడారం,జనవరి 29(వార్త వేదిక సూర్య): తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండోసారి సమ్మక్క-సారక్క జాతర ఇదేనని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను మిగతా 2లో..

# అంతరాయం లేకుండా రాష్ట్రంలో విద్యుత్ సరఫరా

- రాజస్థాన్, గుజరాత్ విధానాలు అధ్యయనం చేయాలి
- పునరుత్పాదక ఇంధన రంగాల పనులు వేగవంతం చేయాలి
- ఉస్మానియా తదితర ఆస్త్రులు నిర్మాణం వేగంగా సాగాలి
- అధికారులతో సమీక్షలో సిఎస్ రామకృష్ణారావు సూచన



హైదరాబాద్,జనవరి 29(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. అలాగే, పునరుత్పాదక ఇంధన రంగంలో చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రాజెక్టుల అమలులో నిర్ణీత కాలపరిమితులను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన, వైద్య ఆరోగ్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమలు, మైన్స్, టిజిఐఐసి, భారత ఫ్యూచర్ సిటీ, ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మూసీ సుందరీకరణ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తదితర శాఖల పనితీరుపై విభాగాల వారీగా గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, టిజి ట్రాన్స్‌కో, టిజి జెన్‌కో, టిజి ఎస్‌పిడిసిఎల్, టిజి ఎన్‌పిడిసిఎల్ విభాగాలలో కొనసాగుతున్న ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతి, అలాగే భవిష్యత్ అవసరాలకు మిగతా 2లో..



# మామునూరు ఎయిర్‌పోర్టుకు భూమి అప్పగింత చరిత్రాత్మక ఘట్టం

- అదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్‌పోర్టుల పనులు వేగవంతం చేయాలి
- బేగంపేట సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): మామునూరు ఎయిర్‌పోర్టుకు అవసరమైన భూమిని కేంద్ర విమానయాన శాఖకు అప్పగించడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ జిల్లా మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన 300 ఎకరాల భూమిని కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుకు అధికారికంగా అప్పగించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గురువారం బేగంపేట విమానాశ్రయంలో జరిగిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మామునూరు ఎయిర్‌పోర్టు కోసం భూసేకరణను పూర్తి చేసి కేంద్రానికి అప్పగించడం గర్వకారణమన్నారు. మామునూరు తరహాలోనే అదిలాబాద్, కొత్తగూడెం పట్టణాల్లో ఏర్పాటు చేయనున్న ఎయిర్‌పోర్టుల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు.

తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తి కేంద్రంలో విమానయాన శాఖ మంత్రిగా మిగతా 2లో..

# రైతుల నోట్లో మట్టి కొట్టి.. బీరు ఫ్యాక్టరీలకు నీళ్లిస్తారా?

- కాంగ్రెస్ పాలనలో రైతులకు భరోసా లేదు..
- పెట్టుబడి సాయానికి దిక్కులేదు..
- బ్రేకులు లేని బస్సులా కాంగ్రెస్ పాలన.. వెంటనే రైతు బంధు, బోనస్, పంట నష్టం డబ్బులు విడుదల చేయాలి..
- మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట, (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో రైతుల పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఈరోజు సిద్దిపేట మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

కేంద్రప్రభుత్వం కందులకు రూ.8,000 మద్దతు ధర నిర్ణయించింది.





దళారులను నమ్మి మోసపోకుండా రైతు సోదరులంతా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. మన దేశంలో నూనె గింజలు, పప్పు దినుసుల కొరత ఉంది. అందుకే రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించి వరికి మిగతా 2లో..



# ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

- కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ

న్యూఢిల్లీ,జనవరి 29(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగిన కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. మిగతా 2లో..

# మున్సిపల్ ఫిర్యాదులపై ఈసీ యాప్ ప్రారంభం

హైదరాబాద్,జనవరి 29 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్య లుంటే ఫిర్యాదులు చేయడానికి ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా సులభంగా ఫిర్యాదు నమోదు చేయవచ్చు. అలాగే.. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయొచ్చని ఎస్ఈసీ పేర్కొంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 11వ తేదిన పోలింగ్ జరగనుంది, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.





# మోమో గోదాం ప్రమాదంలో 21కి చేరిన మృతుల సంఖ్య

- మరో 28 మంది ఆచూకీ తెలియకుండా పోవడంతో ఆందోళన



కోల్‌కతా (వార్త వేదిక సూర్య): కోల్‌కతా దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మోమో ఆహార పదార్థాల గోదాంలో సోమవారం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 21కి చేరుకుంది. మరో 28 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. దీంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అక్కడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అలాగే రాజకీయ నాయకుల పర్యటన నేపథ్యంలో.. బుధవారం అర్ధరాత్రి నుంచి ఆ ప్రాంతంలో నిషేధాజ్ఞలు విధించామని పోలీసులు తెలిపారు.

జనవరి 26(సోమవారం) గణతంత్ర దినోత్సవం వేళ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో జరిగిన భారీ అగ్నిప్రమాదం ఘోర విషాదాన్ని మిగిల్చింది. సోమవారం ఉదయం 3 గంటలకు ఆనంద్‌పూర్ ప్రాంతంలోని రెండు ఆహార గోదాంలలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. అయితే గోదాం లోపల పొడి ఆహార మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఖర్గే, రాహుల్‌తో
# థరూర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మోమో గోదాం ప్రమాదంలో
## 21కి చేరిన మృతుల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

పదార్థాలతో పాటూ మండే వస్తువులు అధికంగా ఉండడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. గంటల తరబడ్గి÷ర్ సిబ్బంది ప్రయత్నం చేసినా మంటలు అదుపులోకి రాలేదు. చాలా సమయం తర్వాత అగ్నిమాపక సిబ్బంది అందులో చిక్కుకున్న వారి కోసం గాలింపులు చేపట్టగా తొలి రోజు 16 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. తాజాగా గురువారం మరో ఐదు మృతదేహాలను గుర్తించారు. దీంతో మృతుల సంఖ్య 21కి చేరింది. మిగతా వారి కోసం గాలింపు చేపడుతున్నారు. అయితే మృతదేహాలను గుర్తించడం కష్టంగా ఉన్నందున.. డీఎన్ఏ ఆధారంగా మృతదేహాల గుర్తింపు చేపడుతున్నామని అధికారులు చెబుతున్నారు. ఇక ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు మోమో కంపెనీ రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. అంతేకాకుండా వారి కుటుంబాలకు ప్రతి నెలా ఆర్థిక సహాయం, వారి పిల్లల చదువు బాధ్యతలు భరిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.

## మేడారం జాతర గిరిజనుల
# మహా కుంభమేళా

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు



తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి 80 కోట్లు, రామప్ప దేవాలయ అభివృద్ధికి 140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు 3.70 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క-సారక్క పేరుతో 890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంబించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.



## మామునూరు ఎయిర్‌పోర్టుకు
# భూమి అప్పగింత చరిత్రాత్మక ఘట్టం

మొదటి పేజీ తరువాయి..

ఉండడం సంతోషకరమని, తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తించి సహకారం అందించాలని కోరారు. 2007లోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీతో ఒప్పందం జరిగినప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మామునూరు ఎయిర్‌పోర్టు ఆలస్యమైందని విమర్శించారు. హైదరాబాద్‌కు మాత్రమే కాకుండా రాష్ట్రంలోని రెండో శ్రేణి నగరాలైన అదిలాబాద్, కొత్తగూడెంలో కూడా ఎయిర్‌పోర్టులు అవసరమని రాష్ట్ర క్యాబినెట్ మొత్తం కేంద్ర మంత్రిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించడం శుభసూచకమన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిజాం కాలంలోనే, 1930లో ప్రారంభమై దక్షిణ భారతదేశంలోనే ఒకప్పుడు అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా గుర్తింపు పొందిందని చెప్పారు. భూసేకరణకు అవసరమైన 300 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి వేగంగా ప్రక్రియ పూర్తి చేసిందని డిప్యూటీ సీఎం తెలిపారు.




# ఈరోజు విచారణకు రాలేను!

- మున్సిపల్ ఎన్నికల్లో బిజీగా ఉన్నా
- ఆ తర్వాత విచారించండి
- నా ఫాంహౌస్‌కి రండి
- సిట్‌కు కేసీఆర్ లేఖ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లిఖితపూర్వకంగా స్పందించారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో తాను పూర్తిగా బిజీగా ఉన్నానని, ఈ కారణంగా సిట్ ముందు హాజరు కావడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం విచారణకు హాజరవుతానని, అందుకు అనుగుణంగా మరో తేదీని ఖరారు చేయాలని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. అలాగే, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 160ను ప్రస్తావించిన కేసీఆర్, 65 ఏళ్లు దాటిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలవకూడదని చట్టంలో స్పష్టంగా ఉందని గుర్తు చేశారు. ఈ నిబంధన ప్రకారం తన నివాసంలోనే విచారణ జరపాలని కోరారు. తాను సిద్దిపేట జిల్లా, మార్కుక్ మండలం, ఎరవల్లి గ్రామంలో నివసిస్తున్నట్లు పేర్కొన్న కేసీఆర్, విచారణ కోసం అధికారులు అక్కడికే రావాలని సిట్‌కు సూచించారు. అలాగే భవిష్యత్తులో జారీ చేసే అన్ని నోటీసులను తన నివాస చిరునామాకే



పంపాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ సిట్ నోటీసులు, వాటిపై కేసీఆర్ ప్రతిస్పందన రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ వ్యవహారంలో సిట్ తదుపరి అడుగులు ఏమిటన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## మేడారం జాతరను
## జాతీయపండుగగా గుర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని భక్తుల సౌకర్యార్థం అనేక శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టిందని రాష్ట్ర మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడారంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, సమ్మక్క-సారక్క జాతరను 'జాతీయ పండుగ'గా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రుల పర్యటనతో ఈ అంశం త్వరలోనే సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమ్మక్క-సారక్క జాతరను గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా, మరో కుంభమేళాగా ఆయన అభివర్ణించారు.

ఈ మహాజాతర విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేసిన అధికారులు, సిబ్బంది మరియు సహకరించిన మీడియా మిత్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సూచనల మేరకు ఇన్‌ఛార్జ్ మంత్రి పర్యవేక్షణలో కేవలం 90 రోజుల్లోనే ఆలయ అభివృద్ధి పనులు మరియు మౌలిక వసతులు పూర్తి చేసినట్లు తెలిపారు. సాధారణంగా నాలుగు రోజులపాటు జరిగే జాతరను, ఈసారి భక్తుల రద్దీ దృష్ట్యా విస్తృత ఏర్పాట్లతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు జాతర ప్రశాంతంగా, సవ్యంగా కొనసాగుతోందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ఇతర జిల్లాల నుంచి వచ్చి సేవలందించిన సిబ్బంది మరియు సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గద్దెల పునర్నిర్మాణం సహా మౌలిక సదుపాయాల పనులు నిర్ణీత కాలంలో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

# రైతుల నోట్లో మట్టి కొట్టి.. బీరు ఫ్యాక్టరీలకు నీళ్లిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యామ్నాయంగా సన్‌ఫ్లవర్, ఆయిల్ పామ్, పప్పు దినుసులు సాగు చేస్తే భూసారం పెరుగుతుంది, చీడపీడలు తగ్గుతాయి, అధిక లాభాలు వస్తాయి.ఎరువుల కోసం మళ్లీ చెప్పులు లైన్లో పెట్టే రోజులు వచ్చాయి. బీజేపీ ప్రభుత్వం సబ్సిడీలకు కోత పెట్టాలని ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తోంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీలో పూర్తిగా విఫలమైంది. పదేళ్ల కేసీఆర్ గారి పాలనలో ఏనాడూ ఎరువులకు కొరత రాలేదు. కరోనా వచ్చినా, నోట్లు రద్దయినా రైతులకు ఇబ్బంది రాలేదు. కానీ కాంగ్రెస్ వచ్చాక మళ్లీ ఎరువుల కోసం తెల్లవారుజామున 3 గంటలకు వచ్చి క్యూలైన్లలో చెప్పులు పెట్టి నిలబడే చీకటి రోజులను తీసుకువచ్చారు..యూరియా దొరక్క రైతులు ప్రైవేటులో అధిక ధరలకు లిక్విడ్ ఎరువులు కొంటూ నష్టపోతున్నారు. ఫిబ్రవరి వచ్చినా రైతు బంధు జాడ లేదు.

యాసంగి సాగు పనులు సాగుతున్నాయి. దుక్కి దున్ని, నాట్లు వేసి, కలుపు తీసి ఎరువులు వేసే సమయం ఇది. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతు బంధు టింగు టింగుమని ఫోన్లలో మోగేది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశానిర్దేశం లేదు..రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? ఎంత ఇస్తారు? 15 వేలా? 12 వేలా? ఎన్ని ఎకరాలకు ఇస్తారు? అనే దానిపై స్పష్టత లేదు.

రైతులు వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెడుతున్నారు. ఆ మిత్తీల భారం రైతుల మీదే పడుతోంది. రైతులకు నీళ్లు బంద్.. బీరు ఫ్యాక్టరీలకు నీళ్లు మాత్రం ఫుల్. ఇవాళ మెదక్ జిల్లాలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సింగూర్ ప్రాజెక్టు కింద 40 వేల ఎకరాలు, గణపురం ప్రాజెక్టు కింద 30 వేల ఎకరాలు.. మొత్తం 70 వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారు. కారణం అడిగితే రిపేర్లు ఉన్నాయి, నీళ్లు లేవు అంటున్నారు. రైతులకు ఇవ్వడానికి లేని నీళ్ల బీరు ఫ్యాక్టరీలకు ఎక్కడి నుంచి వస్తున్నాయి?

ఎక్సైజ్ శాఖ కార్యదర్శి స్వయంగా వచ్చి బీరు ఫ్యాక్టరీలకు నీళ్లు ఆపొద్దు, ఫుల్‌గా ఇవ్వండి అని ఆదేశాలు ఇస్తున్నారు.

మీకు రైతుల కంటే బీరు ఫ్యాక్టరీల ఓనర్లు ఇచ్చే లంచాలు, కమిషన్లే ముఖ్యమా? రైతులు లంచాలు ఇవ్వరని వారి పంటలను ఎండబెడతారా? కేసీఆర్ పాలనలో ఎప్పుడూ క్రాప్ హాలిడే లేదు. మీకు బీరు ఫ్యాక్టరీల మీద ఉన్న ప్రేమరైతుల మీద లేదు..హెలికాప్టర్లో వచ్చి హామీలిచ్చారు.. పైసా విడుదల చేయలేదు..పోయిన వానాకాలంలో వడగండ్ల వాన వల్ల పంట నష్టపోతే, ముఖ్యమంత్రి హెలికాప్టర్లో వచ్చి ఎకరానికి 10 వేలు ఇస్తామని చెప్పారు. ఏడాది గడిచింది.. ఇప్పటికీ ఒక్క పైసా ఇవ్వలేదు. మొన్నటి తుఫాను నష్టానికి పరిహారం లేదు.

బోనస్ పైసలు సగం మందికే ఇచ్చారు, మిగతా వారికి దిక్కులేదు. పోయిన యాసంగి బోనస్ 1100 కోట్లు పెండింగ్ ఉంది. సివిల్ సప్లయ్ మంత్రికి, వ్యవసాయ మంత్రికి, ఆర్థిక మంత్రికి, చివరికి ముఖ్యమంత్రికి కూడా రైతుల గోడు పట్టడం లేదు..మీకు ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం, సిట్ నోటీసులు ఇవ్వడం మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదు. తక్షణమే రాజకీయ కక్ష సాధింపులు పక్కన పెట్టి.. పెండింగ్‌లో ఉన్న రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి..వానాకాలం, యాసంగికి సంబంధించిన పెండింగ్ బోనస్ డబ్బులు చెల్లించాలి. వడగండ్ల వాన, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే అందించాలి.. ఎరువుల కొరత లేకుండా చూడాలి. లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నాను... అని హరీష్ రావు పేర్కొన్నారు.

# అంతరాయం లేకుండా రాష్ట్రంలో విద్యుత్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో విద్యుత్ రంగంలో అమలవుతున్న విధానాన్ని పరిశీలించి మన రాష్ట్రంలో కూడా వివిధ డిస్కంలలో అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిపై సి.ఎస్ కు వివరించారు. ఇ-గవర్నెన్స్, తదితర అంశాలు, అండర్ గ్రౌండ్ కేబులింగ్, విజన్ 2047 లక్ష్యాలు, గ్రేటర్ హైదరాబాద్ భవిష్యత్ విద్యుత్ అవసరాల మేరకు ప్రతిపాదించిన చంద్రవెల్లి, రాయదుర్గం, షాద్ నగర్, పరిగి లో విద్యుత్ సబ్ స్టేషన్ల పనుల పురోగతి పై సి.ఎస్ సమీక్షించారు. ÷ూష్ట్రంలో వరంగల్, ఆల్వాల్, సనత్ నగర్, ఎల్.బి.నగర్, న్యూ ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రి విస్తరణ పలు ప్రాంతాలలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల పురోగతి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, వైద్య సదుపాయాల లభ్యత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల సరఫరా, వైద్య శాఖలో నర్సింగ్, వైద్యుల నియమకాలు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఇహెచ్ఎస్ పథకం, వైద్య పరికరాల సరఫరా తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సి.ఎస్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, పథకాల అమలుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సి.ఎస్, లక్ష్యాల సాధనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. మాతా?శిశు ఆరోగ్యం, సంక్రమణ రోగాల నియంత్రణ, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆసుపత్రుల్లో పరిశుభ్రత, రోగులకు సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జి.హెచ్.యం.సి పరిధిలో చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం, ఆల్వాల్, సనత్ నగర్, ఎల్.బి.నగర్, వరంగల్ ఆసుపత్రుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నూతన ఆసుపత్రుల అవసరాలకు మేరకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఐటీఈ / సీ శాఖలో ప్రస్తుత కార్యకలాపాలు, కొనసాగుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై అధికారులు సి.ఎస్ కు వివరించారు. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ పెట్టుబడుల ఆకర్షణ, స్టార్టప్ ఎకోసిస్టం అభివృద్ధి, ఈ-గవర్నెన్స్ సేవల విస్తరణ, సైబర్ సెక్యూరిటీ, రాష్ట్రంలో ఉన్న 12,751 గ్రామ పంచాయతీలలో ట్గి÷బైర్ విస్తరణ పై సమీక్ష చేశారు.

రాష్ట్రాన్ని ఐటీ రంగంలో మరింత పోటీగా నిలిపే దిశగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా ఐటీ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఐటీ సేవలను ప్రజలకు సులబతరంగా అందించేందుకు ఒక చిరజీబిబం÷ఔ రూపొందించాలని, మీసేవ కేంద్రాలు ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనంత మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో టి్గ÷బైర్ విస్తరణకు తగు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మైన్స్ శాఖలో ఇసుక సరఫరా పై సాండ్ రీచ్ లలో ఏర్పాటు చేసిన సి.సి.టివీల ఏర్పాటు, ఇటీవల కాలంలో చేపట్టిన సంస్కరణలపై అధికారులు సి.ఎస్ కు వివరించారు. భారత ఫ్యూచర్ సిటీ, టిజి ఐఐసి చేపట్టిన పనుల పురోగతి పై సి.ఎస్ సమీక్షించారు. ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మూసీ సుందరీకరణ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ విభాగాలలో చేపట్టిన ప్రాజెక్టలపై సి.ఎస్ సమీక్షించారు. గత మూడు రోజులుగా ఇప్పటి వరకు (13) విభాగాలను ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. రాబోయే రెండు రోజులలో మిగతా విభాగాల సమీక్షకు సిద్ధమవుతున్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, నవీన్ మిట్టల్, మైన్స్ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, హెచ్ యం.డి.ఎ. కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె.శ్రీదేవి, టిజి ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్, టిజి ఎస్పిడీసీల్ సీఎండీ ముషారఫ్ అలీ, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ కమిషనర్ శశాంక, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా, టిజి ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ యం.డి. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికే 80 లక్షల మంది దర్శనం

- రాత్రికి కోటికి మించే అవకాశం
- శాశ్వత అభివృద్ధికోసం మరో 41 ఎకరాల భూసేకరణ
- శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మౌళిక సదుపాయాలు
- జంపన్నవాగునిరంతరంగా పారేలా చర్యలు
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్కల వెల్లడి

మేడారం,జనవరి 29(వార్త వేదిక సూర్య):

మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, గురువారం దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు. క్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యత ను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు.

గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్పలక్నవరం జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని




ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.నివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.





## 31న సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు



**మోత్కూరు, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** సీఎం కప్ 2026 మండల స్థాయి క్రీడోత్సవాలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి టి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడోత్సవాలలో భాగంగా ఖో,ఖో, ఫుట్ బాల్, అథ్లెటిక్ క్రీడలు క్లస్టర్ వారీగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే విద్యార్థులందరూ తమ పేర్లను పి. డి.లు సి. హెచ్, యాదయ్య, కే వెంకటరమణ ,మల్లేశం లను సంప్రదించాలని కోరారు.

## 8వ వార్డులో సిపిఎం అభ్యర్థిగా కూరపాటి జయమ్మ నామినేషన్ దాఖలు..

**మోత్కూరు, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ 8 వార్డుగా బారాస బలపర్చిన సిపిఎం అభ్యర్థిగా కూరపాటి జయమ్మ, రాములు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. .ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాటాలు



చేస్తున్న సి.పి.ఎం అభ్యర్థిగా తనను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు,వేముల బిక్షం, స్థానిక నాయకులు కూరపాటి రాములు, పోచం లక్ష్మణ్, పోచం వీణా, కూరెళ్ల నర్సింహ్మా, కూరపాటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కుట్రలో భాగంగానే కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ నోటీసులు

**మోత్కూరు, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** ఎన్నికలు వచ్చినప్పుడల్లా బి.ఆర్.ఎస్ ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తున్నారని అందులో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫోన్ టాపింగ్ పై నోటీసు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి అన్నారు. సాధారణ ఎన్నికల కాలేశ్వరం కూలిపోయిందని, ఎంపీ ఎన్నికల్లో కారు రేసింగ్ లో కేటీఆర్, అవినీతి చేశారని, ప్రస్తుతం ఫోన్ టాపింగ్ కెసిఆర్ చేయించారని ఏదో రకంగా ఎన్నికల్లో గెలవాలని దురాలచనలతో కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. అవినీతి జరిగితే సంవత్సరం నుంచి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలు నిలదీస్తారని ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారన్నారు.

## మోత్కూరు మున్సిపాలిటీలో రెండో రోజు 34 నామినేషన్లు దాఖలు..

**మోత్కూరు, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఉన్న 12 వార్డులలో 34 నామినేషన్లు దాఖలు చేశారు. 1వ వార్డులో 4 2 వార్డులో 3 3వ, వార్డులో 2 4 వార్డు 3 5వార్డులో 3 6 వ, వార్డులో 0 7వ, వార్డులో 4 8వ, వార్డులో 3 9వ వార్డులో 5 10 వ, వార్డులో 1 11వ,వార్డులో 5 12 వ, వార్డులో 1 నామినేషన్లు వేసినట్లు మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

## కోలనుపాకలో మేరు సంఘం సమావేశం

**- ఆలయ కమిటీ చైర్మన్ల ఏకగ్రీవ ఎన్నిక**

**యాదాద్రి భువనగిరి, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కోలనుపాక గ్రామంలోని శ్రీశ్రీశ్రీ జఠగిరి శంకర దాసమయ్య మేరు మఠం ప్రాంగణంలో యాదాద్రి జిల్లా మేరు



సంఘం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి కుల పెద్దలు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేరు కులస్తులు, జిల్లాలోని వివిధ పట్టణాలు, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్‌గా కొత్తకొండ కర్ణాకర్, ఆలయ చైర్మన్‌గా వెంపటి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.





# శివరాంపల్లి పాఠశాలలో ఘనంగా మండల స్థాయి క్రీడలు

**విజేతలకు బహుమతుల ప్రధానం**

**శివరాంపల్లి, మైలార్‌దేవ్‌పల్లి జట్ల హవా**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టోర్నమెంట్ మరియు క్రీడాకారుల ఎంపిక పోటీలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ క్రీడా వేడుకను రాజేంద్రనగర్ ఎమ్మార్వో బి. రాములు మరియు ఎంఈఓ శంకర్ రాథోడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో బి. రాములు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ.. క్రీడల వల్ల శారీరక



దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు ఉన్న 2 శాతం రిజర్వేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాయంత్రం జరిగిన ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. శివరాంపల్లి జడ్పీహెచ్ఎస్ జట్టు ప్రథమ స్థానాన్ని, రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ స్థానాన్ని సాధించాయి. మైలార్‌దేవ్‌పల్లి జట్టు విజేతగా నిలవగా, శివరాంపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది.

ముఖ్యమంత్రి కప్ ద్వారా గ్రామీణ ప్రాంత క్రీడాకా రులకు జాతీయ స్థాయి వేదికలు లభిస్తాయని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు భూక్యా శ్రీను నాయక్, మండల ఇన్చార్జ్ కేతావత్ గాంగ్యా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు బాలస్వామి రెడ్డి, తరుణ్, వెంకట్, ప్రకాష్, అరుణ్, కార్తీక్ మరియు ఉపాధ్యాయులు కడుమూరి సుదర్శన్, సరళమ్మ, ప్రమిద, కామి శెట్టి వెంకటయ్య, పరమేశ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలల్లో జమచేయాలి

**- సిపిఎం డిమాండ్**

**మోత్కూరు: జనవరి 29 (వార్త వేదిక సూర్య):** యాసంగి వరినాట్లు పూర్తి కావస్తున్నా నేటి వరకు రైతులకు పెట్టుబడి సాయం అందించకపోవడం ఎంతవరకు సమంజసమని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రశ్నించారు. గురువారం నాడు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే ఎకరానికి 10 వేలు ఉన్న పెట్టుబడి సాయాన్ని, 15 వేలకు పెంచుతామని రైతులకు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. యాసంగి వరినాట్లు పూర్తి కావస్తున్న రైతు భరోసా అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతు భరోసాపై ఆధారపడి తప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులకు రైతు భరోసా సకాలంలో రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. . వర్షాకాలంలో అధిక వర్షాలతో వరి,పత్తి పంటలు సరైన దిగుబడులు రాకపోవడంతో రైతులు నష్టపోయారని, వ్యవసాయానికి పెట్టుబడులు



కూడ రాక అప్పులపాలై, రైతులు ఎదుర్కొంటున్న అర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని రైతు భరోసా పై ఏలాంటి అంక్షలు లేకుండా తక్షణమే రైతుల ఖాతాలల్లో నిధులను జమచేసి, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, నాయకులు చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, వెండి యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






## మహేశ్వరం విలేకరుల ఆధ్వర్యంలో

# జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు

**మహేశ్వరం, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా మహేశ్వరం మండలంలోని పత్రికా విలేకరులు అందరూ కలిసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం విలేకరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పత్రికా సంస్థల నుంచి విలేకరులు, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి సీఐ వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. మీడియా ప్రతినిధుల సేవలను అభినందించిన సి ఐ వెంకటేశ్వర్లు, ప్రజలకు సమాచారం అందించడం ద్వారా మీరు ప్రజాసేవ చేస్తున్నారు.

మహేశ్వరం మండల ప్రజల సమస్యలు, అభివృద్ధి విషయాల్లో మీ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు గాని అభివృద్ధి విషయలలో గాని ఎలాంటి ఇబ్బందులు ఎదురైన పత్రిక విలేకరులు ముందు ఉండి సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పత్రికా విలేకరుల సంఘం అధ్యక్షుడు తడకల నర్సింహా, ఉపాధ్యక్షుడు మిద్దింటి ప్రభాకర్, విలేకరులు పాల్గొని ప్రసంగించారు. పత్రికా వృత్తిలో ఉన్నంత కాలం నీతి, నిజాయితీ, సమాజ సేవ ముఖ్యమని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు ప్రసాద్, రాఘవేందర్, ధనుంజయ్ , మీడియా మిత్రులు అక్షర విజేత రిపోర్టర్ దానప్ప గారి చంద్రశేఖర్, కొండని శేఖర్, నాగేశ్, బోల్లేపాక విజేందర్ తడక నరసింహ, వత్తుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

**మోత్కూరు, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు కన్నెబోయిన సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేకరించిన నగదు రూ.60 వేల ను గురువారం మృతుడి కుటుంభ సభ్యులకు మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ గౌరవ సలహాదారులు పురుగుల వెంకన్న, ఉపాధ్యక్షులు. కొణతం సత్తయ్య ,కార్యదర్శి పయ్యంల శ్రీను,ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి సతీష్ సభ్యులు ,పిట్టల బాలయ్య, వాసం ప్రసాద్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి,జంగ సతీష్, మోత్కూరు ప్రదీప్ శర్మ,, బుర్ర శివమల్లేష్,, ఇక్కరి నాగరాజు, మల్లయ్య,, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు..

అదేవిధంగా మృతుడి కుటుంబ సభ్యులకు మోత్కూరు మున్సిపాలిటీ లోని అంగడి బజార్ యువసేన యూత్ ఆధ్వర్యంలో రూ.6వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## ఆత్మకూరులో ఐఓసిఎల్ వారి సేఫ్టీ క్లీనిక్ నిర్వహణ

**-సేఫ్టీ క్లీనిక్ గురించి వివరించిన దుష్యంత్ రాజు**

**ఆత్మకూరు (ఎం), జనవరి 29 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం మానిక్యనిలయ ఇండేన్ గ్రామీణ విత్రక్ వారి ఆధ్వర్యంలో ఐఓసిఎల్ సేల్స్ ఆఫీసర్ వెంకట్ నాగం సంతోష్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో, మానిక్యనిలయ కార్యాలయం వద్ద సేఫ్టీ క్లీనిక్ నిర్వహించారు. అనంతరం డిస్ట్రిబ్యూటర్ ప్రతికంఠం దుష్యంత్ రాజు గ్యాస్ ఉపయోగించే పద్దతులను, జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, ఆపరేటర్ నల్ల అనూష , జోగు నాగరాజు, వినియోగదారులు, మురారిశెట్టి మల్లేశం, రంగు సత్యనారాయణ జక్క శివారెడ్డి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అంతరించిపోతున్న అపర సంజీవని( వేపచెట్టు )

- పచ్చదనానికి ప్రాణ వాయువైన వేప'కు డైబ్యాక్ సెగ.
- వేపాకు మౌనంగా కూలిపోతుంటే రేపటి తరానికి మిలిగేది పశ్చా తమమేనా..
- ఎండి పోతున్న వేపచెట్టుపై వార్త వేదిక సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం.



**మోత్కూరు: జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
మారుమూల పల్లె గడపల నుంచి పట్టణ రహదారుల దాకా ఒకప్పుడు నీడనిచ్చి ఆరోగ్యానికి అండగా నిలిచిన వేపచెట్లు నేడు మౌనంగా కూలిపోతున్నాయి. సుమారు 60,70 ఏళ్ల క్రితం ఆయుర్వేదానికి ప్రాణం, వ్యవసాయానికి రక్షణ కవచం ఉండేది. నాడు గ్రామీణ వైద్యానికి చిరునామానైన వేప చెట్టు....... ప్రస్తుతం ఒక నిశ్శబ్ద శత్రువు బారిన పడింది. పచ్చదనం మొదువారిపోతుంటే మన సంస్కృతిలోని ఆనవాళ్లు కళ్ళముందే కరిగిపోతున్నాయన్నా ఆందోళన ప్రతి పల్లెలలో కనిపిస్తోంది. ఇది కేవలం ఒక చెట్టుకు వ్యాధి మాత్రమే కాదు సుమా......ఇది పర్యావరణ సంక్షోభానికి ముందస్తు హెచ్చరికగా భావించవల్సి వస్తుంది.

## పిచికారి చేస్తే వేప చెట్టుకు రక్షించుకోవచ్చు

**- ఏ.ఈ.ఓ గోపీనాథ్**



250 గ్రాట్రై కో డెర్మా విరిడిని 50 కిలోల పశువుల ఎరువుతో కలిపి చెట్లు మొదట్లో వేయాలి. లీటరు నీటికి 10గ్రా సుడోనామోన్ చెట్టు అంతా తడిసేలా చేయాలి.ఇది సహజ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రసాయన చికిత్స త్రీవత ఎక్కువైతే మాత్రమే లీటర్ నీటికి 3గ్రా ఆపర్ యాక్సి క్లోరైడ్ అలా వీలుకాకుంటే కార్బెండిజమ్ 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

### వేప చెట్లు ఎండిపోవడానికి కారణాలు ఇవే

వేపచెట్లు ఒకే కారణంతో కాదు. ఒకదానికొకటి తోడై పని చేస్తున్న బహుముఖ దాడులతో అంతరించిపోతున్నాయి. డై బ్యాక్ ప్రాణాంతక శీలింద్ర వ్యాధి ఈ వ్యాధి పోమోప్సిస్ అజాడి రాక్టే అనే శిలీంద్రం నుంచి వస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

### వేపాకు లక్షణాలు:

పై నుంచి కిందకు కొమ్మలు ముదురు గోధుమ రంగులోకి మారడం ఆకులు రావడం,చిగుర్లు ఎండిపోవడం పువ్వు వికసించకపోవడం పండ్లు రాలిపోవడం చివరికి ఎండిపోవడం. ఇది నెమ్మదిగా వ్యాపించిన చెట్టును మొత్తం చంపే ప్రమాదకర వ్యాధి. ఈ కీటకం వేప చిగుళ్ల నుంచి రసాన్ని పీల్చి చేస్తుంది. పరాన్ని జీవి (లోరాందాస్ ) చెట్టును లోపల నుంచే ఖాళీ చేసే శత్రువు పిచ్చుకల ద్వారా వ్యాపించే ఈ పరాన్నజీవి మొక్క వేప కొమ్మలపై పెరిగి చెట్టులోని పోషకాలను పీల్చి చెట్టును నిస్సహాయంగా మారుస్తోంది. వాతావరణం మార్పులు వ్యాధులకు అణుకులో వాతావరణం ఆకాల వర్షాలు

### వేపచెట్టును రక్షిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం. .

వేపచెట్టును రక్షించడం ఇంకా ఆలస్యం కాలేదు. సకాలంలో సరైన చికిత్స అందిస్తే చెట్టు తిరిగి కోలుకునే అవకాశం ఉంది. వేప చెట్లను కాపాడుదాం పర్యావరణాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉంది..

## వేప చెట్టు కాపాడుకుందాం... మన సంస్కృతిని రక్షించుకుందాం.



ఈ 3,4 ఏళ్ల నుంచి వేప చెట్లు వింత వ్యాధితో ఎండిపోతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నేటి పరిస్థితులలో వేప చెట్టును రక్షించకపోతే భవిష్యత్ లో ప్రజలు వాటి రక్షణ కోసం వెతకావాల్సి వస్తుంది . ఔషధంగా మనల్ని కాపాడిన వేప పర్యావరణానికి ప్రాణం పోసిన వేప సంస్కృతి ప్రతికగా నిలిచిన వేప ప్రస్తుతం మన చేతిలోనే తన భవితను పెట్టుకుంది.ఇది ప్రభుత్వాల బాధ్యత కాదు...ఇది మన సామూహిక బాధ్యత...ఒక వేప చెట్టును కాపాడితే ఒక కుటుంబాన్ని కాపాడినట్లే.... పర్యావరణం పచ్చదనాన్ని నిలబెట్టినట్లే.... వేప చెట్టును కాపాడుకుందాం మన సంస్కృతిని రక్షించుకుందాం.

**- డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్శింహ్మారెడ్డి**
**రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్**




## అత్యధిక మున్సిపల్ మేయర్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం

**జిల్లా కాంగ్రెస్ నాయకుడు డేగల అంజయ్య యాదవ్**

**వలిగొండ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**



తెలంగాణలో మున్సిపల్ మరియు మేయర్ చైర్మన్లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు డేగల అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ చైర్మన్ లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుని వలె ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ ఫలాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూరు (ఎం), జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన శ్యామల సాలమ్మ (70) గత 10రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. దశదినకర్మ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మజ్జిగ నరేష్,మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, బీసు చందర్ గౌడ్, 6వ వార్డు మెంబర్ లోడి సోములు, లోడి మల్లయ్య,సీనియర్ నాయకులు లోడి శ్రీను, మధు,లోడి పరుశురాం బీసు శ్రీహరి, నరహరి, బొడిగె రవి, విష్ణు , లోడి అంజయ్య, సూరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్ ఏం 9 న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ విజయ్

**మోటకొండూరు, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ ఏం 9 న్యూస్, బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ మాట్లాడుతూ.. ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో మీడియా సంస్థలు ముందుం డాలని కోరారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ వైద్య సేవలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూరు (ఎం), జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని మూడో వార్డులో గల షిలోన్ బావి దగ్గరికి వెళ్లే రోడ్డు గత రెండు సంవత్సరాల నుండి



అసంపూర్ణంగా ఉండి రోడ్డు కి ఇరువైపులా విపరీతమైన కంపచెట్లు ఉండడం వలన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ కి విన్నవించగానే వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చెప్పటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్,వార్డు సభ్యులు పైళ్ల ప్రశాంత్,జిల్లాల మల్లారెడ్డి,కందడి రామిరెడ్డి,కందడి నరసింహారెడ్డి,కందడి వెంకట్ రెడ్డి,జక్క యాకుబ్ రెడ్డి,కొల్లు నాగరాజు,కోల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను:**
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
**యాదాద్రి భువనగిరి:** యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.
**నల్లగొండ :** చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183



## మోడల్‌గా నిలిచేలా ఈద్గా, కబరాస్తాన్‌లు

**- ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**

**సికింద్రాబాద్ జనవరి 29(వార్త వేదిక సూర్య):**
సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఈద్గా, కబరాస్తాన్ లను వివిధ సదుపాయాలతో అభివృద్ధి చేశామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగూడా కబరాస్తా న్ ను పద్మారావు గౌడ్ గురువారం సందర్శించి, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. కార్పొరేటర్ సామాల హేమ, జీ. హెచ్. ఏం. సీ. ఇంజనీరింగ్ అధికారులు మాధవి, వేణు, శ్రీనివాస్, మైనారిటీ నేతలు జహంగీర్ భాయి, ఘౌస్, కాలీమ్ చిచ్చు , మున్నా భాయి, సమన్వయకర్త రాజా సుందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ ఏటా వివిధ పర్వ దినాల సందర్భాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించేందుకు పెద్ద సంఖ్యలో పౌరులు తరలి రానున్ననీదున తగిన ఏర్పాట్లు, సదుపాయాలను కల్పించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.




## ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే కేసీఆర్ నాయకత్వమే శరణ్యం

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ముంచింతల్ బీజేపీ నాయకులు**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నేతలు**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలన్నా, తెలంగాణ పునర్నిర్మాణం జరగాలన్నా మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం శంషాబాద్ మండలం ముంచింతల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుత ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసిగి పోయారని, గ్రామీణ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ముంచింతల్ గ్రామ బీజేపీ నాయకులు పార్టీ సిద్ధాంతాలను



నమ్మి బీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామమని, నియోజక వర్గ అభివృద్ధికి తామంతా ఐక్యంగా పనిచేస్తామని కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1వ వార్డు అభ్యర్థి జొన్నాడ రాధిక నామినేషన్ దాఖలు


**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
మొయినాబాద్ మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జొన్నాడ రాధిక సత్యనారాయణ, గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ



పరిధిలోని ఎమ్మార్సీహెచ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రంలో ఒకటవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జొన్నాడ రాధిక సత్యనారాయణ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి అభ్యర్థి దర్గా వందన నరేందర్ యాదవ్ నామినేషన్..

**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
మొయినాబాద్ మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా దర్గా వందన నరేందర్ యాదవ్ నామినేషన్ వేశారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు లోగల ఒకటవ వార్డు బిజెపి పార్టీ అభ్యర్థి దర్గా వందన నరేందర్ యాదవ్



మొయినాబాద్ మండల బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నామినేషన్ కేంద్రానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రెండవ రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం

**- రెండవ రోజు 77 నామినేషన్లను స్వీకరించిన అధికారులు**

**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బాగంగా గురువారం రెండవ రోజు నామినేషన్ల పర్వం కొనసాగింది. రెండవ రోజు 77 నామినేషన్ల పత్రాలను అధికారులు అభ్యర్థుల నుంచి స్వీకరించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో రెండవరోజు గురువారం నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. 1వ వార్డుకు3, 2వ వార్డుకు4, 3వ వార్డుకు3, 4వ వార్డుకు3, 5వ వార్డుకు3, 6వ వార్డుకు4, 7వ వార్డుకు2, 8వ వార్డుకు4, 9వ వార్డుకు2, 10వ వార్డుకు3, 11వ వార్డుకు3, 12వ వార్డుకు3, 13వ వార్డుకు3, 14వ వార్డుకు4, 15వ వార్డుకు1, 16వ వార్డుకు2, 17వ వార్డుకు1, 18వ వార్డుకు2, 19వ వార్డుకు2, 20వ వార్డుకు8, 21వ వార్డుకు4, 22వ వార్డుకు5, 23వ వార్డుకు3, 24వ వార్డుకు2, 25వ వార్డుకు1, 26వ వార్డుకు1 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మొయినాబాద్ తహసీల్దార్ గౌతంకుమార్, సీఐ పవన్ కుమార్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ అహ్మద్ జాకీర్ తదితరులు ఉన్నారు.

## ఆర్ ఏం 9 న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ డి. అశోక్

**మోటకొండూరు, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆర్ ఏం 9 న్యూస్ టివి, బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్ఐ డి. అశోక్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ..




సమాజంలో మీడియా రంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న సామాజిక సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య పత్రికలు,న్యూస్ ఛానెల్స్ ఒక వారధిలా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిది గుర్రాల నాగరాజు, కానిస్టేబుల్ లు సంతోష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన సిద్ధాంతి స్వప్న నరసింహా గౌడ్

**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 21వ వార్డు అభ్యర్థిగా సిద్ధాంతి సప్నా నర్సింహా గౌడ్ నామినేషన్




వేశారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్సీహెచ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం నామినేషన్ దాఖలు చేశారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులను తనిఖీ చేసిన కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, జనవరి 29(వార్త వేదిక సూర్య):** ఈస్ట్ మారేడ్పల్లి లో జరుగుతున్న సీసీ రోడ్ పనులను గురువారం స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి తనిఖీ



చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఆమె వెంట స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు.





# దేవరకొండలో బీఆర్ఎస్ జోష్

**-బిఆర్ఎస్‌లో ఊపందుకున్న చేరికలు**

**గులాబీ తీర్థం పుచ్చుకున్న దేవరకొండ మాజీ మున్సిపల్ ఛైర్మన్ కేతావత్ మంజ్య నాయక్**

**బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను బారీ మెజారిటీ తో గెలిపించుకోవాలి**

**తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి పట్టణ ప్రజల్లో అవగాహన కల్పించాలని అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి దేవరకొండ మాజీ మున్సిపల్ ఛైర్మన్ కేతావత్ మంజ్య నాయక్, కేతావత్ రూప్ల, భవానీ శ్రీధర్ తోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ తీర్థం పుచ్చుకున్న వారికి కండువాలు కప్పి మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీలో వరుస చేరికలు కొనసాగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పై నమ్మకంతో, గతంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు ఫలితంగా రాష్ట్ర ప్రజలు గులాబీ పార్టీ వైపునకు ఆకర్షితులవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని అన్నారు. బీఆర్ఎస్ తోనే దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని సూచించారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయిందన్నారు. పురపీఠంపై గులాబీ జెండా ఎగురవేయలని ఆకాంక్షించారు.

ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నేతలు నేనావత్ కిషన్ రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,నీల రవికుమార్,బొడ్డుపల్లి కృష్ణ, పగిడిమర్రి నాగరాజు, జమీర్ బాబా, నేనవత్ నాగార్జున,సంతోష్,జైపాల్,తదితరులు ఉన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది**

**క్రికెట్ టోర్నమెంట్‌నీ ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు,చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్**

**దేవరకొండ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** యువత అన్ని రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు,చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్ అన్నారు.గురువారం కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు,చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు.యువతకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. మొదటి బహుమతి 15000 ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి - సిఐటియు

**ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామంలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమడలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామావత్ కవిత వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని వారు అన్నారు మోడీ సర్కార్ కార్మికుల కర్షకుల ప్రజల శ్రమను దోచుకుంటూ బడా కార్పొరేట్ శక్తులను బలపరుస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తూ కార్మికుల్ని బానిసలుగా మార్చాలని బిజెపి సర్కార్ చూస్తుందని వారు అన్నారు నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే వెనక్కి తీసుకోకపోతే ఉద్యమం వేత్తనలేస్తుందని విత్తన సవర్ణ బిల్లు విద్యుత్ సంస్కరణ బిల్లు రద్దు చేయాలని చేయని పక్షంలో ప్రజల ఉద్యమాలకు కార్మిక కర్షక ప్రజల్ని వేగం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు అనంతరం కన్వీనర్ కో కన్వీనర్ ప్రకటించారు కన్వీనర్ గా నల్లగంటి కృష్ణయ్య కో కన్వీనర్ గా మారెపల్లి యాదగిరి ని ప్రకటించారు ఈ కార్యక్రమంలో గండు అరుణ నల్లగంటి సైదమ్మ భాగ్యమ్మ సైదమ్మ ఊశయ్య యాదయ్య వెంకటమ్మ,లక్ష్మణ్, జయమ్మ,పానుకు, సైదమ్మ,స్వప్న, కాశమ్మ ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత కేసీఆర్

**రామావత్ రవీంద్ర కుమార్ మాజీ ఎమ్మెల్యే**

**దేవరకొండ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ జాతి పిత, కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు గౌరవనీయులు కేసీఆర్ గారిపై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తీవ్రంగా ఖండిస్తున్నాం.

కేసీఆర్ గారిని టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే రేవంత్..



అలాంటి చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లాలని ప్రయత్నించడం సూర్యునిపై ఉమ్మి వేయడమే.

స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ గారు.

పరిపాలనలో చేతకానితనంతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి దృష్టి మళ్లించేందుకు

సిట్ పేరుతో నోటీసులు జారీ చేయడం రేవంత్ రెడ్డి చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ట.

ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చని భావించడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం.

చరిత్రను సృష్టించినవాడు కేసీఆర్ గారు అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి.

అధికారం శాశ్వతం కాదు? అహంకారం అంతకంటే కాదు. తెలంగాణ సమాజమంతా కేసీఆర్ గారి వెంటే ఉంది.

రాజకీయ వేధింపులకు బిఆర్ఎస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదు. ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు. బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



## పాత్లవత్ కేస్లీ మృతి బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలం పాత్లవత్ తండాకు చెందిన పాత్లవత్ కేస్లీ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు గురువారం పాత్లవత్ తండాలో కేస్లీ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేస్లీ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట చింతపల్లి పుల్లయ్య, పాత్లవత్ దాస్రు నాయక్, రమావత్ తులిసిరం తదితరులు పాల్గొన్నారు

## కాగుల అంజయ్య యాదవ్ మృతి బాధాకరం

**- కేతావత్ భీల్యా నాయక్**


**దేవరకొండ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండల పరిధిలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన తన అబిమాని కాగుల అంజయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ నివాసానికి చేరుకోని అంజయ్య



యాదవ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎర్రగుంట పల్లి సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పేట వెంకటయ్య,డిండి మాజీ ఎంపిపి ఎర్ర నర్సింహ, శ్రీకాంత్ యాదవ్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్‌లు

**నాంపల్లి, జనవరి 29 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం నల్గొండ జిల్లా ఎస్పీ గారిని గురువారం పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ



గారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాందాస్ తండా సర్పంచ్ మెగావత్ చిట్టి-శ్రీనివాస్ నాయక్,రాందాస్ తండా సింగిల్ విండో మెంబర్ మాజీ సర్పంచ్ సభావత్ తావుర్య నాయక్, చల్లవానికుంట సర్పంచ్ నేనావత్ చందు నాయక్, ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లోని పలు అంశాలపై ఎస్పీ గారితో చర్చించినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## నామినేషన్ దాఖలు

**నల్లగొండ,జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన తొమ్మిదవ వార్డు డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి దీప్లా నాయక్ ముఖ్య నాయకులు వజ్జ శ్రీనివాస్ యాదవ్, కందుల నరేందర్ నామినేషన్ దాఖలు చేసారు.

## పోగొట్టుకున్న 35 మొబైల్ ఫోన్‌లు అప్పగింత

**నల్లగొండ,జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
నల్లగొండ టూ టౌన్ పోలీసులు సాంకేతికత తో రూ.6 లక్షల విలువైన 32 సెల్ ఫోన్లను రికవరీ చేసారు. డి ఎస్పీ శివరాం రెడ్డి ఆదేశాల మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గాలించి వీటిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్



వంటి ప్రాంతాల్లో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సి ఐ రాఘవులు వాటిని అందజేశారు. తమ ఫోన్లు తిరిగి రావడం తో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయి బాల్ బ్యాట్మెంటన్ జట్టుకు నల్లవెల్లి వర్షిత ఎంపిక

**గట్టుప్పల, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి వర్షిత తమిళనాడు రాష్ట్రంలోని ఈ నెల 28 నుండి 1 వరకు జరగనున్న జాతీయ అండర్-19 బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థి వర్షిత తన ప్రతిభతో,జాతీయస్థాయిలో చోటు దక్కించుకున్నరు జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు,. అమృత, పి ఈ డి గణేష్ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బయన్న కోచ్ జంగయ్య.గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబర్చి గ్రామానికి, స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



## జిల్లాలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ,జనవరి 29 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియను సవ్యంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.
గురువారం తన చాంబర్లో మొదటి రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా అధికారులతో నిర్వహించిన ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 6 మున్సిపాలిటీలకు 1



కార్పొరేషన్ కు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కంప్యూటర్ ఆధారిత విధానంలో రాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ (పి ఓ), ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఎ పి ఒ), ఒక ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్ (ఒ పి ఒ) చొప్పున సిబ్బందిని కేటాయించేలా మొదటి రాండమైజేషన్ చేపట్టారు. జిల్లా మొత్తం 162 వార్డులకు గాను 475 పోలింగ్ స్టేషన్లకు అవసరమైన సిబ్బంది ఎంపిక పూర్తయినట్లు తెలిపారు. 20 శాతం రిజర్వ్ సిబ్బందిని కూడా రాండమైజేషన్‌లో పొందుపరిచినట్లు చెప్పారు. ఈ విధానం పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.

రానున్న రోజుల్లో రెండో దశ రాండమైజేషన్ నిర్వహించి, తుది స్థాయిలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు హాజరయ్యారు.

## యాదాద్రిజిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో లోక్ దల్ పార్టీ బరిలో ఉంటుంది

### రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌర బీరప్ప



**యాదాద్రి భువనగిరి, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లాలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీ చేస్తామని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌర బీరప్ప తెలిపారు.

బుధవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో రాష్ట్రీయ లోక దళ్ పార్టీ సభ్యులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు తమతో సంప్రదింపులు జరుపుతున్నారని, అంతేగాకుండా జిల్లాలో తమ ఉనికిని చాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ సాధికారత కల్పించడం తమ పార్టీ ప్రధాన అజెండా అని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు అయిన నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీలలో అభ్యర్థులను బరిలోకి దింపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. టికెట్ల కోసం పార్టీ నాయకులకు, ఆశావాహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. దరఖాస్తుల స్వీకరణకై ఇప్పటికే జిల్లా స్థాయి నేతలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, రెండు రోజులలో చేసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, చేయాలనుకునే ఆసక్తి ఉన్న అభ్యర్థులు పూర్తి వివరాలను 9542632975 నెంబర్ కు వాట్సాప్ చేయాలని సూచించారు. అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అభ్యర్థులను అధికారికంగా ప్రకటిస్తామని గౌర బీరప్ప తెలిపారు.






## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లకు హెచ్చరిక

### - డి.ఎస్.పి శివరాం రెడ్డి

**నల్లగొండ, జనవరి 29 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు గురువారం నల్లగొండ డి.ఎస్.పి కార్యాలయంలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరాం రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఎన్నికల ప్రవర్తన నియమావళి**

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, రౌడీ షీటర్లు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి.

**బైండోవర్ కేసులు**

నేర చరిత్ర కలిగిన ప్రతి ఒక్కరిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి, వారి నుండి మంచి ప్రవర్తన కలిగి ఉంటామని బాండ్ రాయించుకోవడం జరుగుతుంది. బాండ్ నిబంధనలు ఉల్లంఘిస్తే, బాండ్ మొత్తాన్ని జప్తు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. వీరు ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకూడదు, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయకూడదు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారి పై పీడీ యాక్ట్ (పి డి యాక్ట్) ప్రయోగించడంతో పాటు, అవసరమైతే జిల్లా బహిష్కరణ (ఎక్స్టర్నమెంట్) వేటు వేయబడుతుందని డి.ఎస్.పి స్పష్టం చేశారు. మీ పాత పద్ధతులు మార్చుకొని, సత్ప్రవర్తనతో జీవించాలని, లేదంటే మీ కుటుంబాలు ఇబ్బందుల పాలవుతాయని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు, రాఘవ రావు, రాజ శేఖర్ రెడ్డి ఎస్సైలు సైదులు, సతీష్, గోపాల్ రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## దేవరకొండ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది
- కేసీఆర్ గారి హయాంలో పట్టణ ప్రగతి ద్వారా ప్రతినెలా నిధులు విడుదల చేసి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాడం జరిగింది
- అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసింది
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ మోసపూరిత పాలన అంతంకై మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.

దేవరకొండ మున్సిపాలిటీ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆసియా బేగం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫజల్, యూసఫ్, జాఫర్ వీరితోపాటు 50కుటుంబాలు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కేసీఆర్ గారి హయాంలో పట్టణ ప్రగతి ద్వారా ప్రతినెలా నిధులు విడుదల చేసి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాడం జరిగింది అని ఆయన అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది అని ఆయన తెలిపారు.అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసింది అని ఆయన తెలిపారు.మహిళలకు, యువతకు, రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తున్నారు అని ఆయన అన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడం లేదు. దళిత బంధు, బీసీ బంధు పథకాలను పూర్తిగా పక్కన పెట్టారు అని ఆయన అన్నారు. పేదల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది అని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నేతలు నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ బిల్యా నాయక్, గాజుల ఆంజనేయులు,ఇలియాస్ పటేల్,బొడ్డుపల్లి కృష్ణ,ఆఫ్రోజ్, నాగార్జున, జైపాల్,తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి - రైతుకు భారీ నష్టం

- నాంపల్లి మండల ఎంపీడీవో రామకృష్ణ శర్మ గారికి వినతి పత్రం
- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నేతల ఆంజనేయులు యాదవ్

**నాంపల్లి, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం లక్ష్మణాపురం గ్రామంలో వీధి కుక్కల స్వైరవిహారం తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు గడ్డి మల్లయ్య (తండ్రి బీరయ్య) కు చెందిన 15 గొర్రెలను వీధి కుక్కలు గుంపుగా దాడి చేసి చంపివేశాయి. ఈ సంఘటన వల్ల రైతుకు సుమారు రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారూ లక్ష్మణాపురం గ్రామంలో వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయడంతో 15 గొర్రెలు మరణించాయి గతంలో కూడా ఇదే




గ్రామంలో చిన్న పిల్లలపై కుక్కలు దాడి చేసిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు పేర్కొన్నారు ఈ ఘటనపై జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నేతల అంజనేయులు యాదవ్ స్పందిస్తూ, బాధితుడికి న్యాయం చేయాలని కోరుతూ నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ కి ఫిర్యాదు చేశారు బాధితుడైన గడ్డి మల్లయ్యకు ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం ఇప్పించాలి.

ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాలి యానిమల్ బర్త్ కంట్రోల్ (ఃఅ) రూల్స్ 2025 ప్రకారం వీధి కుక్కలకు సర్జికల్ స్టెరిలైజేషన్ మరియు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ చేయించాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో సుదన బోయిన పర్వతాలు,జక్కుల రాజు,నూనె వెంకయ్య, శంకర్ ,నేతల సత్యనారాయణ, నేతల నరసింహా, నేతల శ్రీశైలం,గడ్డి అంజయ్య పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## తెలంగాణ ఉపాధ్యాయ సంఘం 2026

# క్యాలెండర్ ఆవిష్కరణ

**చిట్యాల, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
చిట్యాల మండలం.కాంప్లెక్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్రాంపల్లి లో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపూర్. ప్రాంగణంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బండ మోహన్ రెడ్డి గారు తపస్ నూతన క్యాలెండర్ 2026 ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా తపస్ నాయకులు బుర్రి. గోపాల్ రెడ్డి సంఘ నాయకులు ఉూా.శేఖర్ గారు .జి.చిట్టిబాబు గారు పాఠశాల ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించెందుకే సిఎం కప్ క్రీడా పోటీలు

**గట్టుప్పల,జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహింస్తోందని ఎంపిడిఓ వసంత లక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలో 30న జరిగే సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కబడ్డీ, కోకో ,వాలీబాల్ ,అథ్లెటిక్స్ మరియు యోగా అంశాలలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇట్టి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు నల్లగొండ నియోజక వర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## చైన్ స్నాచింగ్‌లపై అవాస్తవ ప్రచారాలు

**సోషల్ మీడియా పుకార్లపై కమిషన్ సజ్జన్నార్**

**హైదరాబాద్,జనవరి 29(వార్త వేదిక సూర్య):** బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నమ్మవద్దని అదంతా ఉత్తిదే అని






నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇలాంటి ప్రచారాలు రావడంపై ఆయన స్పందించారు. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇలాంటివి నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధ్రువీకరించని వార్తలను, భయపెట్టే పోస్టులను ఫార్వార్డ్ చేయకండి. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం. శాంతిభద్రతల పరిరక్షణలో మాకు సహకరించండి. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయండి. నిశ్చింతగా ఉండండి. మీ భద్రతే మా బాధ్యతని పేర్కొన్నారు.







# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

**మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సవ్యంగా కొనసాగుతుంది**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్**

**నల్లగొండ,జనవరి 29 (వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సవ్యంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ మున్సిపల్ ఎన్నికల పరిశీలకులకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులుగా రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ జి. రమేష్ ను నియమించింది. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా ఆడిట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎస్. వెంకట్ ఆడిత్యను మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమించింది.

ఈ మేరకు సాధారణ పరిశీలకులు రమేష్,వ్యయ పరిశీలకులు వెంకటాదిత్యాలు గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలకులు వివరించారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు వివిధ నోడల్ టీం లను నియమించడమే కాకుండా,వారితో సమావేశం నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ,ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పకుండా అమలు చేస్తున్నామని, అంతేకాక ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ ,కౌంటింగ్, పోలింగ్ కేంద్రాలలో వసతుల వంటి అన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

అనంతరం సాధారణ పరిశీలకులు జి. రమేష్ నల్గొండ మున్సిపాలిటీతో పాటు, చండూరు, చిట్యాల లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ ఎన్నికల పరిశీలకుల నోడల్ ఆఫీసర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, తదితరులు ఉన్నారు.





# రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన అత్యంత అవసరం

**- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్లగొండ,జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన అత్యంత అవసరం అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎన్ జి కాలేజ్ నుండి రామ్ గిరి,క్లాక్ టవర్ వరకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు జండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుత రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని, ఇది అత్యంత ఆందోళనకరమని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడమే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వాడాలని సూచించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని అన్నారు. ఒక్క క్షణ నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపంగా మారుతుందని హెచ్చరించారు.

ట్రాఫిక్ పోలీసుల సూచనలను గౌరవిస్తూ, రహదారిపై శాసనబద్ధంగా ప్రయాణించడమే సురక్షిత జీవనానికి మార్గమని పేర్కొన్నారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ . వాణి, డిటివో లావణ్య, డీఎస్పీ శివరాం రెడ్డి, ఎం వి ఐ కొండయ్య, మల్లికార్జున్ రెడ్డి, స్వప్న ,యువకులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.





## కార్యకర్తలతో నామినేషన్ దాఖలు చేసిన రెండవ వార్డు అభ్యర్థిగా పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య,

# మూడో వార్డు అభ్యర్థిగా రమణ గోని దీపిక శంకరయ్య



**చౌటుప్పల్, జనవరి 29 (వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 20 వార్డుల గాను రెండవ వార్డు అభ్యర్థిగా పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, మూడో వార్డు అభ్యర్థిగా రమణ గోని దీపిక శంకరయ్య భారీ సంఖ్యలో ప్రజలతో కలిపి మూడో వార్డు ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి పెద్ద ఎత్తున ప్రజల తోటి ర్యాలీగా బయలుదేరి చౌటుప్పల రామాలయం లోని శ్రీరాముడు ఆశీస్సులు తీసుకొని సుమారు 500 మంది మహిళా మణులతో కార్యకర్తలతో నామినేషన్ దాఖలు చేసినారు మరియు వివిధ వార్డుల్లో బిజెపి అభ్యర్థులు





నామినేషన్ దాఖలు చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ రమణ గోని శంకరయ్య ముత్యాల భూపాల్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు సురేందర్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ దాసోజు బిక్షమాచారి తడక సురేఖ గోశిక నీరజ వనం ధనంజయ కడారి ఐలయ్య ఎడ్ల మహేశ్వర్ రెడ్డి మరియు పుర ప్రముఖులు మహిళా మణులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# వరుసగా సినిమాలతో ప్రభాస్ బిజీ

వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాల్నైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.






# యుఫోరియాతో విజయం సాధిస్తా..

**- గుణశేఖర్**

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు.



ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

# హైప్ క్రియేట్ చేసినా.. ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

## సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మంక పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చాడు.



# ఒప్పకోకుంటే లేచి పోదామనుకున్నం

## పెళ్లి వార్తలపై షికింగ్ విషయాలు చెప్పిన కీర్తి సురేశ్

'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది. పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.



# అమ్మా నీ ఆశీర్వాదమే నా బలం

## తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్

పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు.

ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు



చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**